హెచ్ డి ఎఫ్‌సి బ్యాంకు డిపాజిట్ అకౌంట్‌లకు సిటిజెన్స్ చార్టర్

హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు

మేము అర్థం చేసుకుంటాం మీ ప్రపంచాన్ని

ఉపోద్ఘాతం

రుణాలు ఇచ్చేందుకు ప్రజల నుంచి డిపాజిట్‌లు స్వీకరించడం బ్యాంకు యొక్క ముఖ్యమైన విధుల్లో ఒకటి. నిజం చెప్పాలంటే, బ్యాంకింగ్ సిస్టమ్‌లో డిపాజిటర్‌లు ప్రధాన వాటాదారులు. డిపాజిటర్‌లు మరియు వాళ్ళకు చెల్లించే వడ్డీలు భారతదేశంలో బ్యాంకింగ్‌కి గల రెగ్యులేటరి చట్రంలో కీలకంగా ఉంటాయి మరియు ఇది బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం, 1949లో పొందుపరచడం జరిగింది. డిపాజిట్‌లపై వడ్డీ రేట్లు మరియు డిపాజిట్ అకౌంట్‌ల నిర్వహణ గురించిన ఇతర అంశాలపై ఎప్పటికప్పుడు ఆదేశాలు/సలహాలు జారీచేసేందుకు రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాకు సాధికారత కలదు. ఆర్థిక వ్యవస్థలో సంస్కరణలు మరియు వడ్డీ రేట్లపై నియంత్రణల ఎత్తివేతతో, ఆర్‌బిఐ జారీచేసిన విస్తృత మార్గదర్శకాల లోపల డిపాజిట్ పథకాలను రూపొందించే స్వేచ్ఛ ఇప్పుడు బ్యాంకులకు ఉంది.

డిపాజిట్‌లపై ఈ విధాన పత్రం బ్యాంకు అందించే వివిధ డిపాజిట్ పథకాల రూపకల్పనకు సంబంధించిన మార్గదర్శక సిద్ధాంతాలను మరియు అకౌంట్ నిర్వహణకు సంబంధించిన నియమ నిబంధనలను వివరిస్తోంది. డిపాజిటర్‌ల హక్కులను ఈ పత్రం గుర్తిస్తోంది మరియు ప్రజల నుంచి డిపాజిట్‌ల స్వీకరణ, కస్టమర్‌లకు ప్రయోజనం కలిగించేందుకు వివిధ డిపాజిట్‌ల నిర్వహణ మరియు కార్యకలాపాలు, వివిధ డిపాజిట్ అకౌంట్‌లపై వడ్డీ చెల్లింపు, డిపాజిట్ అకౌంట్‌ల మూసివేత, డిపాజిట్ అకౌంట్‌ల మూసివేత, చనిపోయిన డిపాజిట్‌దారుల డిపాజిట్‌లను చెల్లించే పద్ధతి, మొదలైనటువంటి వివిధ అంశాలకి సంబంధించిన సమాచారాన్ని తెలియజేయడం లక్ష్యం. వ్యక్తిగత కస్టమర్‌లతో నిర్వహించే లావాదేవీల్లో ఈ పత్రం గొప్ప పారదర్శకత తీసుకొస్తుంది మరియు కస్టమర్‌లకు వాళ్ళ హక్కుల గురించి చైతన్యం కల్పిస్తుంది. డిమాండు చేయకుండానే పొందేందుకు హక్కు ఉన్న సర్వీసులను కస్టమర్ పొందేలా చూడటం అంతిమ లక్ష్యం.

ఈ పత్రం ఒక విస్తృత చట్రం, దీనిలో సామాన్య డిపాజిట్‌దారుల హక్కులు గుర్తించబడతాయి. వివిధ డిపాజిట్ స్వీమ్‌లు మరియు సంబంధిత సర్వీసులపై సవివరమైన నిర్వహణ సూచనలు ఎప్పటికప్పుడు జారీచేయబడతాయి. కస్టమర్‌ల పట్ల బ్యాంకు నిబద్ధత కోడ్‌లో తెలియజేసిన విధంగా వ్యక్తిగత కస్టమర్‌ల పట్ల బ్యాంక్‌కు గల నిబద్ధతలను ఈ విధానాన్ని అవలంబించేటప్పుడు బ్యాంకు పునరుద్ఘాటిస్తోంది.

డిపాజిట్ అకౌంట్‌ల రకాలు

బ్యాంకు అందించే వివిధ డిపాజిట్ పథకాలు భిన్న పేర్లతో కేటాయించబడతాయి, డిపాజిట్ పథకాలను ప్రధానంగా ఈ కింది రకాలుగా వర్గీకరించవచ్చు. ప్రధాన డిపాజిట్ పథకాల నిర్వచనం ఈ కింది విధంగా ఉంటుంది:–

i) ''డిమాండు డిపాజిట్స్'' అంటే బ్యాంకు పొందిన డిపాజిట్ అని అర్థం, దీన్ని కోరుకున్నప్పుడు విత్‌డ్రా చేసుకోవచ్చు.

ii) ''సేవింగ్స్ డిపాజిట్స్'' అంటే ఒక రకమైన డిమాండ్ డిపాజిట్ అని అర్థం, ఇది నిర్ణీత వ్యవధిలో బ్యాంకు అనుమతించే విత్‌డ్రాయల్స్ సంఖ్య మరియు విత్‌డ్రాయల్స్ మొత్తాలకు కూడా సంబంధించి ఆంక్షలకు లోబడి ఉంటుంది.

iii) ''టర్మ్ డిపాజిట్' అంటే నిర్ణీత వ్యవధి ముగిసిన తరువాత మాత్రమే ఉపసంహరించుకునేలా నిర్ణీత కాలానికి బ్యాంకు పొందే డిపాజిట్ అని అర్థం మరియు దీనిలో రికరింగ్/డబుల్ బెనిఫిట్ డిపాజిట్స్/షార్ట్ డిపాజిట్స్/ఫిక్స్‌డ్ డిపాజిట్స్/సెలవారి ఆదాయ సర్టిఫికెట్/త్రైమాసిక ఆదాయ సర్టిఫికెట్ మొదలైనటువంటి డిపాజిట్‌లు ఉంటాయి.

iv) ''నోటీసు డిపాజిట్'' అంటే నిర్దిష్టమైన వ్యవధికి, కానీ ఒక పూర్తి బ్యాంకింగ్ రోజు నోటీసు ముందుగా నోటీసు ఇవ్వడం ద్వారా విత్‌డ్రా చేసుకోగల టర్మ్ డిపాజిట్ అని అర్థం.

v) ''కరెంటు అకౌంట్'' అనేది ఒక రకమైన డిమాండు డిపాజిట్, అకౌంట్‌లో ఉన్న బ్యాలెన్స్‌పై ఆధారపడి ఎన్నిసార్లు అయినా లేదా అంగీకరించిన నిర్దిష్టమైన మొత్తాన్ని విత్‌డ్రాయల్ చేసుకునేందుకు అనుమతించడం జరుగుతుంది మరియు దీనిలో ఇతర డిపాజిట్ అకౌంట్‌లు ఉంటాయి, ఇవి సేవింగ్స్ డిపాజిట్ లేదా టర్మ్ డిపాజిట్ అయివుంటాయి.

డిపాజిట్ అకౌంట్ ప్రారంభం మరియు నిర్వహణ

A) ఆర్‌బిఐచే జారీచేయబడిన ''నో యువర్ కస్టమర్'' (కెవైసి) లేదా బ్యాంకు అవలంబించే ఇలాంటి ఏవైనా ఇతర నిబంధనలు లేదా ప్రక్రియల కింద అవసరమైనట్లుగా తగిన జాగ్రత్తలను ఏదైనా డిపాజిట్ అకౌంట్‌ని తెరిచే ముందు బ్యాంకు తీసుకుంటుంది. ఎవరైనా ప్రాస్పెక్టివ్ డిపాజిటర్ ఖాతా ప్రారంభంచటకు ఉన్నత స్థాయిలో అనుమతి కావలసి ఉంటే, ఖాతా ప్రారంభంచటంలో ఏదేని జాప్యానికి గల కారణాలు ఖాతాదారులకి తెలియజేయబడతాయి మరియు బ్యాంకు యొక్క అంతిమ నిర్ణయం సాధ్యమైనంత త్వరగా ఖాతాదారులకి తెలియజేయడం జరుగుతుంది.

B) అకౌంట్‌ని తెరిచే ఫారాలు మరియు ఇతర మెటీరియల్‌ని ప్రాస్పెక్టివ్ డిపాజిటర్‌కి బ్యాంకు అందిస్తుంది. ఇవ్వవలసిన సమాచారం వివరాలు మరియు వెరిఫికేషన్ మరియు/లేదా రికార్డు కోసం సమర్పించవలసిన పత్రాలు వీటిల్లో ఉంటాయి. ఖాతా ప్రారంభంచుటకు అనుసరించాల్సిన పద్ధతులు వాటికి సంభందించి ఖాతాదారులకి ఉన్న అనుమానాలు నిష్పత్తి చేయటం వంటివి ఖాతా ప్రారంభించే బ్యాంకు అధికారి విధి నిర్వహణలో భాగం

C) సేవింగ్స్ బ్యాంకు అకౌంట్ మరియు కరెంటు డిపాజిట్ అకౌంట్ లాంటి డిపాజిట్ పథకాలకు, ఇలాంటి అకౌంట్‌ల నిర్వహణకు సంబంధించిన నియమ నిబంధనల భాగంగా నిర్వహించబడే కొన్ని కనీస/సగటు బ్యాలెన్స్‌లను మామూలుగా బ్యాంకు స్పష్టంగా నిర్ణయిస్తుంది. అకౌంట్‌లో నిర్ణీత కనీస/సగటు బ్యాలెన్స్‌ని నిర్వహించడంలో విఫలమైతే ఎప్పటికప్పుడు బ్యాంకు నిర్ణయించిన చార్జీలు విధించబడతాయి. సేవింగ్స్ బ్యాంకు అకౌంట్‌కి, నిర్ణీత కాలంలో లావాదేవీలు, నగదు ఉపసంహరణల సంఖ్యపై కూడా బ్యాంకు ఆంక్షలు పెట్టవచ్చు. అలాగే, చెక్కుల పుస్తకాలు జారీచేసేందుకు, అకౌంట్‌ల అదనపు స్టేట్‌మెంట్, డూప్లికేట్ పాస్‌బుక్, ఫోలియో చార్జీలు మొదలైనటువంటి వాటికి చార్జీలను బ్యాంకు తెలియజేయవచ్చు. ఇలాంటి వివరాలన్నీ, అకౌంట్‌ల నిర్వహణకు సంబంధించిన నియమ నిబంధనలు మరియు ఇవ్వబడే వివిధ సర్వీసులకు చార్జీల షెడ్యూలు అకౌంట్‌ని తెరిచేటప్పుడు ప్రాస్పెక్టివ్ డిపాజిటర్‌కి తెలియజేయబడతాయి.

D) అర్హత కలిగిన వ్యక్తికి/వ్యక్తులకు మరియు కొన్ని సంస్థలకు/ఏజెన్సీలకు (ఎప్పటికప్పుడు రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) సలహా ఇచ్చినట్లుగా) సేవింగ్స్ బ్యాంకు అకౌంట్‌లు తెరవవచ్చు. డబ్బు పొదుపుజేసే అలవాటును వ్యక్తికి (వ్యక్తిగత కస్టమర్‌లు) నేర్పడం మరియు భవిష్యత్తులో వాళ్ళకు గల డబ్బు అవసరాన్ని తీర్చేందుకు సహాయపడేలా ఈ అకౌంట్‌లు రూపొందించబడ్డాయి. చెక్కులు/ఎటిఎం ద్వారా ఈ అకౌంట్లలో డబ్బు డిపాజిట్ చేయవచ్చు/వీటి నుంచి డబ్బు విత్‌డ్రా చేసుకోవచ్చు. వడ్డీని ఆర్జించడమే కాకుండా ఇంట్లో కనీసం నగదు ఉంచేందుకు ఇది కస్టమర్‌లకు సహాయపడుతుంది.

కరెంట్ అకౌంట్‌లను వ్యక్తులు/భాగస్వామ్య సంస్థలు/ప్రైవేటు మరియు పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు/హిందూ అవిభక్త కుటుంబాలు/స్పెసిఫైడ్ అసోసియేట్స్/సొసైటీలు/ట్రస్టులు, మొదలైనవి తెరవవచ్చు.

టర్మ్ డిపాజిట్ అకౌంట్‌లను వ్యక్తులు/భాగస్వామ్య సంస్థలు/ప్రైవేటు మరియు పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు/హిందూ అవిభక్త కుటుంబాలు/స్పెసిఫైడ్ అసోసియేట్స్/సొసైటీలు/ట్రస్టులు, మొదలైనవి తెరవవచ్చు. సమాజంలోని ప్రతి దశలో పెట్టుబడిపెట్టే ప్రజల యొక్క ఆకాంక్షలను మరియు అవసరాలకు సరిపోయేలా బ్యాంకు వివిధ డిపాజిట్ స్కీమ్‌లను రూపొందించింది.

E) డిపాజిట్ అకౌంట్‌ని ప్రారంభస్తున్న తీసుకునే తగిన జాగ్రత్తల ప్రక్రియలో ఖాతాదారుల చిరునామా ధృవీకరణ, గుర్తింపు, వృత్తి మరియు ఆదాయ మార్గం వంట వాటిపై సంతృప్తి కరమైన నిర్ధారణకి రావటం జరుగుతుంది బ్యాంకుకు ఆమోదయోగ్యమైన వ్యక్తి నుంచి ప్రాస్పెక్టివ్ డిపాజిటర్ పరిచయం పొందడం మరియు అకౌంట్‌ని తెరుస్తున్న/నిర్వహిస్తున్న వ్యక్తి/ల తాజా ఫోటోగ్రాఫ్‌లు తీసుకోవడం తగిన జాగ్రత్తల ప్రక్రియలో ఉంటాయి.

F) కెవైసి నిబంధనల అనుగుణంగా తగిన జాగ్రత్తలతో పాటు చట్ట ప్రకారం ఆదాయపు పన్ను చట్టం/నిబంధనల కింద తెలియజేసినట్లుగా పర్మనెంట్ అకౌంట్ నంబరు (పాన్) లేదా జనరల్ ఇండెక్స్ రిజిస్టరు (జిఐఆర్) నంబరు లేదా ఫారం 60 లేదా 61లో ప్రత్యామ్నాయ డిక్లరేషన్‌లను బ్యాంకు తీసుకోవలసి ఉంటుంది.

G) వ్యక్తి అతని/ఆమె పేరుతో (స్టేటస్: సింగిల్ పేరులో ఉన్న అకౌంట్ అని అంటారు) లేదా ఒకరి కంటే ఎక్కువ మంది వ్యక్తులు వాళ్ళ సొంత పేర్లతో (స్టేటస్: జాయింట్ అకౌంట్ అంటారు) డిపాజిట్ అకౌంట్‌లను ప్రారంభించవచ్చు. తల్లిని సంరక్షకురాలుగా లేదా సహజమైన సంరక్షకునిని ఉంచుకొని మైనర్ కూడా సంయుక్తంగా సేవింగ్స్ బ్యాంకు అకౌంట్‌ని తెరవవచ్చు (స్టేటస్: మైనర్ యొక్క అకౌంట్ అంటారు). 12 సంవత్సరాల వయస్సు దాటిన మైనర్‌లను కూడా స్వతంత్రంగా సేవింగ్స్ బ్యాంకు అకౌంట్‌ని ప్రారంభించటానికి మరియు నిర్వహించడానికి అనుమతించడం జరుగుతుంది.

H) జాయింట్ అకౌంట్‌ని నిర్వహించుట: ఒకరి కంటే ఎక్కువ మంది వ్యక్తులు ప్రారంభించిన జాయింట్ అకౌంట్‌ని ఒకే వ్యక్తి లేదా ఒకరి కంటే ఎక్కువ మంది వ్యక్తులు ఉమ్మడిగా నిర్వహించవచ్చు. అకౌంట్‌ని నిర్వహించడానికి మాండేట్‌ని అకౌంట్‌దారులందరి సమ్మతితో మార్చుకోవచ్చు. సహజ సంరక్షకునితో/సంరక్షకునితో ఉమ్మడిగా మైనర్ తెరిచిన సేవింగ్స్ బ్యాంకు అకౌంట్‌ని సహజ సంరక్షకుడు/సంరక్షకురాలు మాత్రమే నిర్వహించగలరు.

I) పై అకౌంట్‌ల్లో ఉన్న బ్యాలెన్స్‌ని తీసుకోవడానికి ఈ కింది మాండేట్‌లలో ఏదో ఒకటి జాయింట్ అకౌంట్‌దారులు ఇవ్వవలసి ఉంటుంది.

i) ఎవరో ఒకరు లేదా జీవించివున్నవారు: ఒక అకౌంట్‌ని ఎ మరియు బి అనే ఇద్దరు వ్యక్తులు తెరిచారనుకుందాం. అకౌంట్‌దారుల్లో ఎవరైనా ఒక వ్యక్తి చనిపోతే జీవించివున్న వ్యక్తికి తుది బ్యాలెన్స్ సొమ్ము వడ్డీతో పాటు, వర్తిస్తే, చెల్లించబడుతుంది.

ii) ఎవరైనా లేదా జీవించివున్న వ్యక్తి/లు: అకౌంట్‌ని కనుక ఎ, బి మరియు సి కంటే ఎక్కువ మంది వ్యక్తులు నిర్వహిస్తే, అకౌంట్‌దారుల్లో ఎవరైనా చనిపోతే జీవించివున్న వ్యక్తికి తుది బ్యాలెన్స్ సొమ్ము వడ్డీతో పాటు, వర్తిస్తే, చెల్లించబడుతుంది.

పైన ఇవ్వబడిన మేండేట్‌లు టర్మ్ డిపాజిట్‌ల మెచ్యూరిటి తేదీ నాడు లేదా తరువాత మాత్రమే వర్తిస్తాయి లేదా ఆపరేట్ అవుతాయి. అకౌంట్‌దారులందరి సమ్మతితో ఈ మేండేట్‌ని సవరించవచ్చు.

J) డిపాజిట్‌దారుని అభ్యర్థన మేరకు, అతని/ఆమె తరపున అకౌంట్‌ని నిర్వహించేందుకు మరొక వ్యక్తికి అతను ఇచ్చిన అధీకృతాన్ని/పవర్ ఆఫ్ అటార్నీని బ్యాంకు రిజిస్టరు చేస్తుంది.

K) టర్మ్ డిపాజిట్ అకౌంట్‌దారులు డబ్బు డిపాజిట్ చేసే సమయంలో డిపాజిట్ అకౌంట్ మూసివేతకు సంబంధించి లేదా మెచ్యూరిటి తేదీ నుంచి మరింత కాలానికి డిపాజిట్‌ని రెన్యువల్ చేయవలసిందిగా నిర్దేశనలు ఇవ్వవచ్చు. టర్మ్ డిపాజిట్ చెల్లింపు గురించి ఏవైనా రాతపూర్వక నిర్దేశనలు ఇవ్వకపోతే, మెచ్యూరిటి అయిన డిపాజిట్ యొక్క అదే అవధికి అప్పుడు అమలులో ఉన్న వడ్డీ రేట్లకు ప్రాప్తించిన వడ్డీతో పాటు డిపాజిట్‌ని పునరుద్ధరించడానికి బ్యాంకుకు హక్కు ఉంది.

L) అకౌంట్‌ని తెరవడానికి సంబంధించిన నియమ నిబంధనల ప్రకారం సేవింగ్స్ బ్యాంకు మరియు కరెంట్ డిపాజిట్ అకౌంట్‌దారులకు ఎప్పటికప్పుడు అకౌంట్ స్టేట్‌మెంట్‌ని బ్యాంకు పంపుతుంది. సేవింగ్స్ అకౌంట్‌దారులందరికీ పాస్‌బుక్ సదుపాయం ఉచితంగా లభిస్తుంది.

M) డిపాజిటర్ అభ్యర్థన మేరకు డిపాజిట్ అకౌంట్‌లు బ్యాంకు యొక్క మరొక బ్రాంచి దేనికైనా బదిలీచేయబడతాయి.

నామినేషన్ సదుపాయం

డిపాజిట్ అకౌంట్‌లు, సేఫ్ డిపాజిట్ లాకర్‌లు, సేఫ్ కస్టడీలో ఉన్న వస్తువులు మొదలైన వాటిల్లో బ్యాంకు నామినేషన్ సదుపాయం కల్పిస్తుంది. వ్యక్తులు ప్రారంభించిన డిపాజిట్ అకౌంట్‌లన్నిటికీ నామినేషన్ సదుపాయం లభిస్తుంది. ఇలా చేసుకున్న నామినేషన్‌ని అకౌంట్‌దారుడు/లు ఏ సమయంలోనైనా రద్దుచేసుకోవచ్చు లేదా మార్చుకోవచ్చు. బొటనవేలి ముద్ర వేయడం ద్వారా కస్టమర్ నామినేషన్, రద్దు లేదా మార్పు చేసేటప్పుడు, ఇద్దరు సాక్షులు అటెస్ట్ చేయవలసిన అవసరం ఉంటుంది. మైనర్ పేరుతో చేసే నామినేషన్ కూడా, అపాయింటీ(ల) మైనారిటి వ్యవధిలో మరొక మేజర్ వ్యక్తి పేరును పేర్కొనవలసి ఉంటుంది.

డిపాజిట్‌దారులందరూ నామినేషన్ సదుపాయం వినియోగించుకోవాలని బ్యాంకు సిఫారసు చేస్తోంది. ఒకవేళ డిపాజిట్‌దారుడు/లు చనిపోతే, చట్టబద్ధ వారసుల ట్రస్టీగా అకౌంట్‌లో ఉన్న బ్యాలెన్స్ మొత్తాన్ని పొందుతారు. నామినేషన్ సదుపాయం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో డిపాజిట్ అకౌంట్‌ని తెరిచేటప్పుడు డిపాజిటర్‌కి తెలియజేయబడతాయి.

వడ్డీ చెల్లింపులు

I) ఎస్‌బి వడ్డీ రేటు డీరెగ్యులేషన్‌పై రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రస్తుత ఆదేశం ప్రాతిపదికగా, ఎప్పటికప్పుడు బ్యాంకు తెలియజేసిన రేటుకు సేవింగ్ అకౌంట్‌పై వడ్డీ చెల్లించబడుతుంది. ఏప్రిల్ 1, 2010 నుంచి అర్ధ సంవత్సరం ప్రాతిపదికన రోజువారి ప్రొడక్ట్‌పై వడ్డీ చెల్లించబడుతుంది.

ii) రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఆదేశాల వరంగా, టర్మ్ డిపాజిట్‌లపై త్రైమాసిక విరామాల్లో వడ్డీ లెక్కించబడుతుంది మరియు డిపాజిట్‌ల వ్యవధిని బట్టి బ్యాంకు నిర్ణయించిన రేటుకు చెల్లించబడుతుంది. ఒకవేళ నెలవారి డిపాజిట్ స్కీమ్ అయితే, వడ్డీ త్రైమాసికానికి లెక్కించబడుతుంది మరియు డిస్కౌంటెడ్ విలువకు నెలవారిగా చెల్లించబడుతుంది. ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ సూచించిన సంప్రదాయాలు మరియు ఫార్ములాకు అనుగుణంగా బ్యాంకుచే టర్మ్ డిపాజిట్‌లపై వడ్డీ లెక్కించబడుతుంది.

iii) డిపాజిట్‌లపై వడ్డీ రేటు బ్రాంచి ఆవరణలో ప్రముఖంగా ప్రదర్శించడం జరుగుతుంది. డిపాజిట్ స్కీమ్‌లు మరియు ఇతర సంబంధిత సర్వీసులకు సంబంధించిన మార్పులు ఏవైనా కూడా ముందుగా తెలియజేయబడతాయి మరియు ప్రముఖంగా ప్రదర్శించబడతాయి.

iv) సంవత్సరంలో వాస్తవ రోజుల సంఖ్యపై ఆధారపడి వడ్డీని బ్యాంకు లెక్కిస్తుంది. ఒకవేళ, డిపాజిట్ లీప్ మరియు లాప్‌యేతర సంవత్సరంలోకి వ్యాపిస్తే, రోజుల సంఖ్యపై అంటే లీపు సంవత్సరంలో 366 రోజులు మరియు లీప్‌యేతర సంవత్సరంలో 365 రోజులపై ఆధారపడి వడ్డీ లెక్కించబడుతుంది.

v) ఎవరైనా వ్యక్తికి ఉన్న టర్మ్ డిపాజిట్‌లన్నిటిపై చెల్లించిన/చెల్లించబడే మొత్తం వడ్డీ కనుక ఆదాయపు పన్ను చట్టం కింద తెలియజేసిన మొత్తాన్ని మించితే మూలం వద్ద పన్నును మినహాయించవలసిన చట్టబద్ధ బాధ్యత బ్యాంకుకు ఉంది. మినహాయించిన పన్ను మొత్తానికి బ్యాంకు పన్ను మినహాయింపు సర్టిఫికెట్ (టిడిఎస్ సర్టిఫికెట్) జారీచేస్తుంది. డిపాజిటర్ కనుక, టిడిఎస్ నుంచి మినహాయింపునకు హక్కు కలిగివుంటే ప్రతి ఆర్థిక సంవత్సరం ఆరంభంలో నిర్ణీత ఫార్మాట్‌లో డిక్లరేషన్‌ని సమర్పించవచ్చు.

మైనర్‌ల అకౌంట్‌లు

I) మైనర్ సేవింగ్స్ బ్యాంకు అకౌంట్‌ని ప్రారంభించవచ్చు మరియు దీన్ని సహజ సంరక్షకులు లేదా మైనర్ స్వయంగా, అతని/ఆమె వయస్సు 12 సంవత్సరాల కంటే ఎక్కువ ఉంటే, నిర్వహించుకోవచ్చు. అకౌంట్‌ని ఉమ్మడిగా ప్రారంభించవచ్చు.

ii) మేజర్ అయిన తరువాత, అలనాటి మైనర్ అతని/ఆమె అకౌంట్‌లో ఉన్న బ్యాలెన్స్‌ని ధృవీకరించుకోవాలి మరియు అకౌంట్ కనుక సహజ సంరక్షకునిచే/సంరక్షకునిచే నిర్వహించబడుతుంటే, అలనాటి మైనర్ యొక్క తాజా స్పెసిమెన్ సంతకాన్ని సహజ సంరక్షకునిచే నిర్ధారణ చేయించడం జరుగుతుంది మరియు అన్ని నిర్వహణ ఉద్దేశాల కోసం రికార్డుల్లో ఉంచబడుతుంది.

నిరక్షరాస్యుడి/అంధుడి అకౌంట్

బ్యాంకు దాని స్వయం నిర్ణయాధికారం మేరకు నిరక్షరాస్యుడికి కరెంట్ అకౌంట్‌లే కాకుండా డిపాజిట్ అకౌంట్‌లు ప్రారంభించవచ్చు. ఇలాంటి వ్యక్తి యొక్క అకౌంట్‌ని ప్రారంభించవచ్చు, అయితే బ్యాంకుకు మరియు డిపాజిటర్‌కి ఉభయులకూ తెలిసిన సాక్షితో పాటు అతను/ఆమె బ్యాంకును స్వయంగా సంప్రదించవలసి ఉంటుంది. మామూలుగా, ఇలాంటి సేవింగ్స్ బ్యాంకు అకౌంట్‌కి చెక్కు పుస్తకం సదుపాయం ఇవ్వబడదు. డిపాజిట్ సొమ్ము మరియు/లేదా వడ్డీ సొమ్ము ఉపసంహరణ/పునర్‌చెల్లింపు సమయంలో ఖాతాదారులు బొటనవేలి ముద్రను లేదా మార్క్‌ని ఆ వ్యక్తి యొక్క గుర్తింపును నిర్ధారణ చేయగలిగిన అధీకృత అధికారి సమక్షంలో వేయవలసి ఉంటుంది. ఖాతాదారునికి ఇవ్వబడిన పాస్‌బుక్ మొదలైనవాటిని జాగ్రత్తగా మరియు సురక్షితంగా ఉంచుకోవలసిన అవసరాన్ని బ్యాంకు వివరిస్తుంది. ఒకవేళ అంధులు కనుక చదువుకున్నవారైతే, ఎటిఎం/డెబిట్ కార్డు, చెక్కు పుస్తకం తదితర సదుపాయాలు కల్పించబడతాయి. అకౌంట్‌కి సంబంధించిన నియమ నిబంధనలను బ్యాంకు అధికారి వివరిస్తారు.

జాయింట్ అకౌంట్‌దారుల పేరు/ర్లు చేర్చడం లేదా తీసేయడం

జాయింట్ అకౌంట్‌దారులందరి అభ్యర్థన మేరకు జాయింట్ అకౌంట్‌దారుని/ల పేరు/ర్లను బ్యాంకు చేర్చవచ్చు లేదా తీసేయవచ్చు ఇలాంటి పరిస్థితులు ఏర్పడితే లేదా జాయింట్ అకౌంట్‌దారునిగా మరొక వ్యక్తి పేరు చేర్చడానికి డిపాజిట్‌దారు అనుమతిస్తే.

కస్టమర్ సమాచారం

కస్టమర్‌ల నుంచి సేకరించిన కస్టమర్ సమాచారం బ్యాంకు, వాటి సబ్సిడరీలు మరియు అనుబంధీకులు సర్వీసులను లేదా ప్రొడక్ట్‌లను విక్రయించేందుకు ఉపయోగించబడదు. ఇలాంటి సమాచారాన్ని ఉపయోగించాలని బ్యాంకు ప్రతిపాదిస్తే, అది ఖచ్చితంగా అకౌంట్‌దారుని సమ్మతితోనే చేయబడుతుంది.

కస్టమర్ అకౌంట్‌లను గోప్యంగా ఉంచుట

కస్టమర్ నుంచి వ్యక్తీకరించిన లేదా సూచిత సమ్మతి లేకుండా మూడవ వ్యక్తికి లేదా పక్షానికి కస్టమర్ అకౌంట్ యొక్క వివరాలు/పర్టిక్యులర్స్ వెల్లడించబడవు. అయితే, చట్ట ప్రకారం తప్పనిసరిగా సమాచారాన్ని వెల్లడించవలసిన, ప్రజలకు వెల్లడించవలసిన కర్తవ్యం ఉన్న, బ్యాంకు ప్రయోజనాల దృష్ట్యా వెల్లడించవలసిన పరిస్థితులు దీనికి మినహాయింపు.

టర్మ్ డిపాజిట్‌ని గడువు ముగియడానికి ముందే ఉపసంహరించుకొనుట

డిపాజిటర్ చేసిన అభ్యర్థన మేరకు, డిపాజిట్ చేసే సమయంలో అంగీకరించిన నియమ నిబంధనల ప్రకారం డిపాజిట్ వ్యవధి ముగియడానికి ముందే టర్మ్ డిపాజిట్‌ని ఉపసంహరించుకునేందుకు బ్యాంకు అనుమతిస్తుంది. ప్రిఫరెన్షియల్ రేట్ల కింద బుక్‌చేసుకున్న టర్మ్ డిపాజిట్‌లకు పాక్షిక ఉపసంహరణ అనుమతించబడదు.

గడువు తీరడానికి ముందే డిపాజిట్‌ని వెనక్కి తీసుకుంటే వర్తించే వడ్డీ రేటు ఈ కింది వాటి యొక్క తక్కువ మొత్తం ఉంటుంది:

- డిపాజిట్ బుక్‌చేయబడిన అసలు/కుదింపు అవధికి బేస్ రేటు లేదా
- బ్యాంకులో డిపాజిట్ అమలులో ఉన్న అవధికి బేస్ రేటు వర్తిస్తుంది

డిపాజిట్‌ని బుక్‌చేసే తేదీ నాటికి రూ. 1 కోటి కంటే తక్కువ డిపాజిట్‌లకు వర్తించే రేటే బేస్ రేటు.

5 కోట్లకు మించిన డిపాజిట్‌లకు, డిపాజిట్ బుకింగ్ తేదీ నాటికి 5 కోట్లకు వర్తించే రేటే బేస్ రేటు.

స్వీప్-ఇన్‌లు మరియు పాక్షిక ఉపసంహరణలతో సహా, ఇలాంటి గడువుకు ముందే చేసుకునే ఉపసంహరణలకు, వర్తించే రేటుపై 1% జరిమానా బ్యాంకు విధిస్తుంది.

ఓవర్‌డ్యూ టర్మ్ డిపాజిట్‌ల రెన్యువల్

మెచ్యూరిటి అయిన టర్మ్ డిపాజిట్‌ని నవీకరించినప్పుడు, మెచ్యూరిటి తేదీ నాటికి వర్తించినట్లుగా డిపాజిట్‌దారునిచే తెలియజేయబడిన వ్యవధికి పునరుద్ధరించిన వడ్డీ రేటు వర్తింపజేయబడుతుంది. ఒకవేళ నవీకరణ అభ్యర్థన కనుక మెచ్యూరిటి తేదీ తరువాత అందితే, ఇలాంటి ఓవర్‌డ్యూ డిపాజిట్‌లు మెచ్యూరిటి తేదీ నుంచి గడువు తేదీ నాటికి వర్తించే వడ్డీ రేటుకు నవీకరించబడతాయి, అయితే మెచ్యూరిటి తేదీ నుంచి 14 రోజుల లోపల ఇలాంటి అభ్యర్థన అందితేనే. మెచ్యూరిటి తేదీ నుంచి 14 రోజుల తరువాత నవీకరించిన ఓవర్‌డ్యూ డిపాజిట్‌ల విషయంలో, ఎప్పటికప్పుడు బ్యాంకు నిర్ణయించే రేటు చొప్పున ఓవర్‌డ్యూ వ్యవధికి వడ్డీ చెల్లించబడుతుంది.

డిపాజిట్‌లపై అడ్వాన్స్‌లు

అవసరమైన సెక్యూరిటి డాక్యుమెంట్లు సమర్పించిన మీదట డిపాజిట్‌దారు/లచే తగిన విధంగా డిశ్చార్జిచేసిన టర్మ్ డిపాజిట్‌లపై రుణం/ఓవర్‌డ్రాఫ్ట్ సదుపాయం కోసం డిపాజిట్‌దారు/లు చేసుకున్న అభ్యర్థనను బ్యాంకు పరిశీలించవచ్చు. మైనర్ పేరుతో ఉన్న డిపాజిట్‌పై కూడా రుణం మంజూరు చేసే విషయం బ్యాంకు పరిశీలించవచ్చు. అయితే, రుణం మైనర్ ప్రయోజనం కోసమని తెలియజేస్తూ తగిన డిక్లరేషన్‌ని డిపాజిట్‌దారు/దరఖాస్తుదారు సమర్పించవలసి ఉంటుంది.

చనిపోయిన వ్యక్తి డిపాజిట్ అకౌంట్‌లో బకాయిల పరిష్కారం

I) డిపాజిట్‌దారుడు కనుక బ్యాంకులో నామినేషన్‌ని రిజిస్టరు చేయించుకుంటే, చనిపోయిన డిపాజిట్‌దారుని అకౌంట్‌లో ఉన్న బ్యాలెన్స్ మొత్తం, నామినీ యొక్క గుర్తింపు మొదలైన వాటి గురించి బ్యాంకు సంతృప్తిచెందిన తరువాత నామినీ అకౌంట్‌కి బదిలీ చేస్తుంది లేదా నామినీకి చెల్లిస్తుంది.

ii) బ్యాంకులో నామినేషన్ రిజిస్టరు చేయబడిన చోట జాయింట్ అకౌంట్ విషయంలో కూడా పైన ఇవ్వబడిన ప్రక్రియ పాటించబడుతుంది.

iii) జాయింట్ డిపాజిట్ అకౌంట్‌లో, జాయింట్ అకౌంట్‌దారుల్లో ఒకరు చనిపోయినప్పుడు, చనిపోయిన వ్యక్తి యొక్క చట్టబద్ధ వారసులకు మరియు జీవించివున్న డిపాజిటర్(ల)కు చెల్లింపును బ్యాంకు ఉమ్మడిగా చేయవలసి ఉంటుంది. అయితే, అకౌంట్‌లో బ్యాలెన్స్‌ని ''ఎవరో ఒకరు లేదా జీవించివున్న వ్యక్తి, పూర్వ/తరువాతి వ్యక్తి లేదా జీవించివున్న వ్యక్తి, జీవించివున్నవాళ్ళలో లేదా జీవించివున్న వ్యక్తి, మొదలైనటువంటివారి'' రూపంలో డిస్పోజబుల్‌కి జాయింట్ అకౌంట్‌దారులు మ్యాండేట్‌ని ఇవ్వకపోతే, చనిపోయిన వ్యక్తి యొక్క వారసులు చట్టబద్ధ పేపర్లు సమర్పించడంలో జాప్యాన్ని నివారించే మ్యాండేట్ ప్రకారం చెల్లింపు చేయబడుతుంది.

iv) నామినేషన్ లేనప్పుడు మరియు క్లెయిమ్‌దారుల మధ్య వివాదాలు లేనప్పుడు, చనిపోయిన వ్యక్తి యొక్క అకౌంట్‌లో ఉన్న సొమ్మును బ్యాంకు యొక్క బోర్డు ఆమోదించిన పరిమితి వరకు చట్టబద్ధ పత్రాల కోసం పట్టుపట్టకుండా వాళ్ళ తరపున డబ్బు పొందేందుకు చట్టబద్ధ వారసులచే మ్యాండేట్ ఇవ్వబడిన వ్యక్తిచే లేదా చట్టబద్ధ వారసులందరిచే ఉమ్మడి దరఖాస్తుపై మరియు ఇండెమ్నిటిపై బ్యాంకు చెల్లిస్తుంది. చట్టబద్ధ లాంఛనాలను పూర్తిచేయడంలో జరిగే జాప్యం విషయంలో సామాన్య డిపాజిట్‌దారులు ఎలాంటి ఇబ్బందులుపడకుండా చూసేందుకే ఇది.

చనిపోయిన వ్యక్తి అకౌంట్‌లో ఉన్న టర్మ్ డిపాజిట్‌పై చెల్లించబడే వడ్డీ

I) ఒకవేళ డిపాజిట్ మెచ్యూరిటి తేదీకి ముందు డిపాజిట్‌దారు చనిపోతే మరియు డిపాజిట్ సొమ్మును మెచ్యూరిటి తేదీ తరువాత క్లెయిమ్ చేసుకుంటే, మెచ్యూరిటి తేదీ వరకు తగ్గింపు రేటుకు వడ్డీని బ్యాంకు చెల్లిస్తుంది. మెచ్యూరిటి తేదీ నుంచి చెల్లింపు తేదీ వరకు, బ్యాంకు సరళ వడ్డీని మెచ్యూరిటి తేదీ నాటికి వర్తించే రేటు చొప్పున, మెచ్యూరిటి తేదీ తరువాత బ్యాంకు వద్ద డిపాజిట్ ఉన్న కాలానికి, ఈ విషయంలో బ్యాంకు విధానం ప్రకారం, చెల్లిస్తుంది.

ii) అయితే, డిపాజిట్ మెచ్యూరిటి తేదీ తరువాత డిపాజిటర్ మరణిస్తే, మెచ్యూరిటి తేదీ నుంచి చెల్లింపు తేదీ వరకు సేవింగ్స్ డిపాజిట్ రేటుకు (మెచ్యూరిటి తేదీ నాటికి ఉన్నట్లుగా) వడ్డీని బ్యాంకు చెల్లిస్తుంది.

డిపాజిట్‌లకు బీమా రక్షణ

కొన్ని పరిమితులు మరియు షరతులకు లోబడి డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారంటీ కార్పోరేషన్ ఆఫ్ ఇండియాచే (డిఐసిజిసి) అందించబడే బీమా స్కీమ్ కింద బ్యాంకు డిపాజిట్‌లన్నీ కవర్ చేయబడతాయి. అమలులో ఉన్న బీమా రక్షణ డిపాజిటర్‌కి అందుబాటులో ఉంచబడతాయి.

స్టాప్ పేమెంట్ సదుపాయం

డిపాజిటర్‌లు జారీచేసిన చెక్కులకు సంబంధించి వాళ్ళ నుంచి స్టాప్ పేమెంట్ సూచనలను బ్యాంకు స్వీకరిస్తుంది. తెలియజేసిన విధంగా చార్జీలు తిరిగిరాబట్టుకోబడతాయి.

డార్మంట్ అకౌంట్‌లు

కస్టమర్ కనుక వరుసగా 2 సంవత్సరాల కంటే ఎక్కువ కాలం పాటు సేవింగ్స్ మరియు కరెంట్ అకౌంట్‌ని నిర్వహించకపోతే (క్రెడిట్ వడ్డీ/డెబిట్ వడ్డీ లాంటి సిస్టమ్ జనరేటెడ్ లావాదేవీలు మినహాయించి) డిపాజిటర్ మరియు బ్యాంకు పరంగా డార్మంట్ అకౌంట్‌గా పరిగణించబడుతుంది. ఈ అకౌంట్‌ని ఆపరేట్ చేసేందుకు క్రియాశీలం చేయవలసిందిగా డిపాజిటర్ అభ్యర్థించవచ్చు.

స్థాయీ ఉత్తర్వులు

అదే బ్రాంచిలో, బ్యాంకు యొక్క మరొక బ్రాంచి దేనిలోనైనా నిర్వహించే ఒక అకౌంట్ నుంచి ఇతర అకౌంట్(ల)కు ఫండ్స్ బదిలీ/రెమిటెన్స్ కోసం బ్యాంకుకు స్థాయీ ఉత్తర్వులు ఇవ్వవచ్చు.

డైరెక్ట్ డెబిట్

కస్టమర్ అకౌంట్‌కి ''నేరుగా డెబిట్'' ద్వారా ఎప్పటికప్పుడు చెల్లింపులు చేసేందుకు బ్యాంకు ఎలక్ట్రానిక్ క్లియరింగ్ సర్వీసు (ఇసిఎస్) అందిస్తుంది. మ్యూచువల్ ఫండ్స్, మొదలైన వాటిల్లో యుటిలిటి బిల్లులు/రుణాల/బీమా ప్రీమియం/పెట్టుబడి ఇఎంఐ చెల్లించేందుకు ఈ సదుపాయాన్ని ప్రధానంగా ఉపయోగిస్తారు. ఇసిఎస్ వివరాలు అన్ని బ్రాంచిల్లోనూ లభిస్తాయి.

సేఫ్ డిపాజిట్ లాకర్‌లు

ఈ సదుపాయం బ్యాంకు బ్రాంచిలన్నిటిలోనూ లభించదు మరియు సదుపాయం లభించిన చోటల్లా, సేఫ్ డిపాజిట్ వాల్ట్ కేటాయింపు ఈ సర్వీసుకు అందించబడే ఇతర నియమ నిబంధనల లభ్యత మరియు అనువర్తనకు లోబడి ఉంటుంది. సేఫ్ డిపాజిట్ లాకర్‌లను వ్యక్తి (మైనర్ కాకపోతే) ఒక్కరే లేదా మరొక వ్యక్తి(లు), హిందూ అవిభక్త కుటుంబాలు, సంస్థలు, లిమిటెడ్ కంపెనిలు, అసోసియేట్‌లు, సొసైటీలు, ట్రస్టులు, మొదలైనవాటితో ఉమ్మడిగా తీసుకోవచ్చు. ఒక్కరే లేదా ఉమ్మడిగా లాకర్‌లను కలిగివున్న వ్యక్తి(ల)కు నామినేషన్ సదుపాయం లభిస్తుంది. ఒకవేళ లాకర్‌లను కనుక ఉమ్మడి పేర్లతో కలిగివుంటే, ఇద్దరు నామినీలను నియమించుకోవచ్చు. లాకర్ సదుపాయాన్ని పొందినవారిలో ఒక వ్యక్తి చనిపోతే లాకర్‌లకు ప్రవేశసౌలభ్యం కలిగివుండటానికి జాయింట్ లాకర్ హోల్డర్‌లు డిపాజిట్ అకౌంట్‌లకు మాదిరిగా మాండేట్ ఇవ్వవలసి ఉంటుంది. లాకర్‌లో ఉన్న వస్తువుల డిస్పోజల్‌కి నామినేషన్ లేదా మాండేట్ లేకపోతే, ఉమ్మడి వ్యక్తులకు ఇబ్బందులు లేకుండా చూసేందుకు, డిపాజిట్ అకౌంట్‌లకు వర్తించిన విధంగానే ఇండెమ్నిటిపై చట్టబద్ధ వారసులకు లాకర్‌లోని వస్తువులను బ్యాంకు విడుదల చేస్తుంది.

ఫిర్యాదులు మరియు గ్రీవెన్స్‌ల పరిష్కారం

బ్యాంకు అందించే సేవలకు సంబంధించి డిపాజిట్‌దారులకు ఏదైనా ఫిర్యాదు/గ్రీవెన్స్ ఉంటే, కస్టమర్ ఫిర్యాదు/గ్రీవెన్స్‌ల పరిష్కారం కోసం బ్యాంకు నియమించిన అధికారి(ల)ని సంప్రదించడానికి హక్కు ఉంది. ఫిర్యాదులు/గ్రీవెన్స్‌ల పరిష్కారానికి ఏర్పాటుచేసిన వ్యవస్థ వివరాలు బ్రాంచి ఆవరణలో ప్రదర్శించబడతాయి. ఫిర్యాదు దాఖలుచేసే ప్రక్రియకు సంబంధించిన సమాచారం అంతా బ్రాంచి అధికారులు ఇస్తారు. ఫిర్యాదు దాఖలు చేసిన తేదీ నుంచి ఒక నెల లోపల ఒకవేళ డిపాజిట్‌దారునికి బ్యాంకు నుంచి ఎలాంటి స్పందన రాకపోతే లేదా బ్యాంకు నుంచి వచ్చిన స్పందనతో అతను/ఆమె సంతృప్తిచెందకపోతే, రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే నియమించబడిన బ్యాంకింగ్ ఒంబుడ్స్‌మన్‌ని సంప్రదించడానికి అతనికి/ఆమెకు హక్కు ఉంది.

చెక్ వసూళ్ళకు, ఊరవతలి చెక్కుల యొక్క వెంటనే జమకు విధానం మరియు

1. **స్థానిక చెక్కులు**

స్థానికంగా చెల్లించదగ్గ చెక్కులు మరియు ఇతర అన్యాక్రాంతయోగ్యతా పత్రాలు. కేంద్రాలవద్ద అమలులో ఉండే క్లియరింగ్ వ్యవస్థ ద్వారా సమర్పించబడతాయి. నిర్ణీతమైన గడువు సమయానికి ముందు బ్రాంచ్ కౌంటర్ల వద్ద మరియు బ్రాంచ్ ఆవరణలోగల కలెక్షన్ బాక్స్‌లలో డిపాజిట్ చేయబడిన చెక్కులు పరిష్కారంకోసం అదే రోజున సమర్పించబడతాయి. గడువు తీరే సమయాలు, బ్రాంచ్ బ్రాంచ్‌కి వేర్వేరుగా ఉంటాయి. వర్తించే గడువు తీరే సమయాలు, చెక్ డ్రాప్‌బాక్స్‌పైన మరియు బ్రాంచిలలో కస్టమర్ల సౌకర్యార్థం ప్రదర్శించబడతాయి.

గడువు సమయం తీరిన వెనుక డిపాజిట్ చేయబడినవి, కేంద్రానికి దూరంగాగల ఎటిఎమ్‌లవద్ద, బ్రాంచ్ ఆవరణ బయటగల కలెక్షన్ల బాక్స్‌లలో డిపాజిట్ చేయబడినవి తరువాతే క్లియరింగ్ ఆ వృత్తిలో సమర్పించబడతాయి. అదే రోజున లేదా క్లియరింగ్ సెటిల్‌మెంట్ జరిగిన సమయం నుంచి గరిష్ఠంగా మరుసటి పని దినాన మేము కస్టమర్ అకౌంట్‌కి క్రెడిట్ చేస్తాము. అలా కల్పించబడిన మొత్తాలను తిరిగి తీసుకోవడం, క్లియరింగ్ హౌస్ యొక్క చెక్ నివేదిక ప్రకారం అనుమతించబడుతుంది.

2. **ఊరవతలి చెక్కులు**

ఊరవతలి చెక్కుల యొక్క మొత్తం ఈ కింద వివరించబడిన నియమాల ప్రకారం కస్టమర్ల ఎకౌంట్‌కి జమ చేయబడుతుంది.

ఊరవతలి కేంద్రాలవద్ద గల ఇతర బ్యాంక్‌లపై రాయబడిన చెక్కులు సాధారణంగా ఆ కేంద్రాల వద్ద గల బ్యాంక్ యొక్క బ్రాంచీలు ద్వారా సేకరించబడతాయి. బ్యాంక్‌కి తన సొంత బ్రాంచ్ అంటూ లేనిచోట పత్రం వసూల చేయబడేందుకు నేరుగా గ్రహీత బ్యాంక్‌కి పంపబడుతుంది లేదా ఒక కరెస్పాండెంట్ బ్యాంక్ ద్వారా వసూలు చేయబడుతుంది. బ్యాంక్ ఆర్‌బిఐ ద్వారా ప్రతిపాదించబడే కేంద్రాలవద్ద అటువంటి వసూలు చేసే సేవలున్న నేషనల్ క్లియరింగ్ సర్వీసెస్‌ని కూడా ఉపయోగిస్తుంది. ఊరవతలి కేంద్రాల వద్దగల బ్యాంక్ బ్రాంచ్‌లపై చెక్కులు, వాడుకలో ఉన్న ఇంటర్–బ్రాంచ్ ఏర్పాట్లను ఉపయోగించడం ద్వారా వసూలు చెయ్యబడతాయి.

1. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌కి బ్రాంచ్ గల మెట్రో / నాన్ మెట్రో నగరాలపై రాయబడిన చెక్కులకు, స్పష్టంగా నిధులు అందుకోబడగానే జమ ఇవ్వబడుతుంది. నిధులు రోజు ప్రారంభంలోని జమల విడుదల యొక్క భాగంగా రోజుకు ఒకసారి క్లయింట్ ఎకౌంట్‌కి జమ చేయబడుతుంది.

   a) ప్రధాన మెట్రోల (ముంబయి, చెన్నై, కోల్‌కతా, ఢిల్లీ) మధ్య ఇతర బ్యాంక్‌ల యొక్క చెక్కులకు: వసూలు చేయబడేందుకు 7 పనిరోజులు

   b) మెట్రో కేంద్రాలు మరియు రాష్ట్ర రాజధానులు (నార్త్ ఈస్టరన్ రాష్ట్రాలు మరియు సిక్కిమ్ తప్ప ఇతర చోట్ల): ఎక్కువలో ఎక్కువ సమయం 10 పనిరోజుల సమయం

   c) మాకు బ్రాంచీలున్న అన్ని ఇతర కేంద్రాలలో : ఎక్కువలోఎక్కువ 14 పనిరోజుల సమయం

2. మాకు బ్రాంచీలు లేకుండా బ్యాంక్‌తో ఏర్పాటుగల మరియు మాకు కరెస్పాండెంట్ బ్యాంక్‌తో ఏర్పాటు లేనిచోట్ల : ఎక్కువలోఎక్కువ 14 పనిరోజులు

పై వాటికి వర్తించే ఛార్జీలు, ప్రతి ఉత్పత్తి కోసం షెడ్యూల్ ఆఫ్ ఛార్జెస్‌లో ఎప్పటికప్పుడు నిర్వచించిన ప్రకారం ఉంటాయి.

* పనిరోజులు – అంటే ఆయా కేంద్రాలలో శనివారాలు, ఆదివారాలు మరియు బ్యాంక్ సెలవురోజులు మినహాయించి.

3) **స్పీడ్ క్లియరింగ్:**

బ్యాంకుల్లో కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్స్‌ని (సిబిఎస్) అమలుచేయడం వల్ల కలుగుతున్న సాంకేతిక ప్రయోజనాన్ని ఉపయోగించుకోవడం ద్వారా అవుట్‌స్టేషన్ చెక్కుల కలెక్షన్‌లలో సమాయాన్ని తగ్గించే ఉద్దేశంతో ''స్పీడ్ క్లియరింగ్'' అనే కొత్త క్లియరింగ్ యంత్రాంగాన్ని రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రవేశపెట్టింది.

అవుట్‌స్టేషన్ చెక్కుల క్లియరెన్స్ సోర్స్/డిపాజిట్ లొకేషన్‌లోనే క్లియరెన్స్ కావడాన్ని కొత్త క్లియరింగ్ యంత్రాంగం సుగమం చేసింది మరియు చెక్కులను భౌతికంగా డెస్టినేషన్/డ్రాయీ లొకేషన్‌కి పంపడం ఉండదు. చెల్లింపు చేసే పూర్తి ప్రక్రియలో క్లయింట్ అకౌంట్‌లకు డెబిట్ చేయడం మరియు సంతకం వెరిఫికేషన్ మొదలైనవి డిపాజిట్ లొకేషన్‌లో బ్రాంచిచే చేయబడతాయి. జనవరి 01, 2010 నుంచి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు స్పీడ్ క్లియరింగ్‌ని అన్ని లొకేషన్‌లలోనూ అమలుచేస్తోంది.

4) **విదేశాలలో చెల్లించదగిన చెక్కులు**

బ్యాంక్‌కి బ్రాంచ్ వ్యవహారాలు (లేదా ఒక అనుబంధ సంస్థ మొదలైనవాటి ద్వారా బ్యాంకింగ్ వ్యవహారాలు) ఉన్న విదేశీ కేంద్రాల వద్ద చెల్లించదగిన చెక్కులు ఆ ఆఫీసు ద్వారా వసూలు చేయబడతాయి. కరెస్పాండెంట్ ఉనికిగల దేశాలు/ కేంద్రాలలో కరెస్పాండెంట్ బ్యాంక్‌ల యొక్క సేవలు వినియోగించబడతాయి. బ్యాంక్ లేదా దాని కరెస్పాండెంట్స్ యొక్క ప్రత్యక్ష ఉనికి లేని కేంద్రాల వద్ద గల విదేశీ బ్యాంక్‌లపై రాయబడిన చెక్కులు కొన్ని సందర్భాలలో కరెస్పాండెంట్ బ్యాంక్‌లలో ఒకదాని వద్ద నిర్వహించబడే, ఆయా నోస్ట్రో ఎకౌంట్‌కి మొత్తానికి జమచేయమని నేరుగా గ్రహీత బ్యాంక్‌కి పంపబడతాయి.

ప్రముఖ కరెన్సీల విషయంలో వాడుకలోగల వేచి ఉండవలసిన సమయం ఈ దిగువ సూచించబడింది.

కరెన్సీ	మామూలుగా వేచి ఉండవలసిన సమయం
యుఎస్‌డి చెక్కులు	న్యూయార్క్‌లో చెల్లించదగిన చెక్కులకోసం, వేల్యూ తేదీనుండి 5 రోజుల అంతర్జాతీయ పనిరోజులు
	న్యూయార్క్‌లో బయట చెల్లించదగిన చెక్కులకోసం, వేల్యూ తేదీనుండి 16 రోజుల అంతర్జాతీయ పనిరోజులు
జిబిపి చెక్కులు	వేల్యూ తేదీనుండి 14 రోజుల అంతర్జాతీయ పనిరోజులు
ఇయుఆర్ చెక్కులు	ఫ్రాంక్‌ఫర్ట్‌లో చెల్లించదగిన చెక్కులకోసం, వేల్యూ తేది నుండి 2 వ అంతర్జాతీయ పనిరోజులు
	ఫ్రాంక్‌ఫర్ట్ బయట చెల్లించదగిన చెక్కులకోసం, వేల్యూ తేది నుండి 15 వ అంతర్జాతీయ పనిరోజులు
ఎయుడి చెక్కులు	వేల్యూ తేది నుండి 10 అంతర్జాతీయ పనిరోజులు
సిఎడి చెక్కులు	వేల్యూ తేది నుండి 11 అంతర్జాతీయ పనిరోజులు

- వేల్యూ తేదీ, మా నోస్ట్రో ఎకౌంట్‌కి జమ చేయబడిన తేదీ.
- కస్టమర్ ఎకౌంట్‌కి జమ చేయబడే తేదీన అమలులోగల కార్డ్ రేట్ పర్తించే మారకపు రేటు అయి ఉంటుంది.
- గడువుతేదీ, నోస్ట్రో ఎకౌంట్‌కి జమ చేయబడిన తేదీ, ప్లస్ పైన స్పష్టంగా నిర్ణయించబడిన, మామూలుగా వేచి ఉండవలసిన సమయం.
- మా నోస్ట్రో అకౌంట్‌లో క్రెడిట్ కనిపించిన తేదీ నుంచి కస్టమర్ అకౌంట్‌కి క్రెడిట్ చేయబడే సమయం వరకు చెక్కు విలువపై కస్టమర్‌కి వడ్డీ (సేవింగ్ బ్యాంకు రేటు ప్రకారం) చెల్లించబడుతుంది.

గమనిక:

భారతదేశం వెలుపల ఉన్న కరెస్పాండెంట్ బ్యాంకు ద్వారా పేయీ బ్యాంకుకు కలెక్షన్ కోసం పంపబడిన విదేశీ కరెన్సీ చెక్కు/ఇన్‌స్ట్రుమెంట్‌ని, డ్రాయీ దేశాల్లో చెక్కు కలెక్షన్‌కి సంబంధించి అప్పుడు అమలులో ఉన్న క్లియరింగ్ నిబంధనలు/చట్టాలు ప్రకారం, ''తగినన్ని ఫండ్స్‌లేకపోవడం'', ''అకౌంట్‌ని క్లోజ్‌చేయడం'', ''మోసపూరిత చెక్కులు''తో సహా, కానీ వీటికే పరిమితం కావు, ఏ కారణంతోనైనా, కూలింగ్ పీరియడ్ తరువాత, డిపాజిటర్ అకౌంట్‌లోకి సొమ్మును క్రెడిట్ చేసిన తరువాత పేయీ బ్యాంకు తిరిగిపంపవచ్చు.

ఇలా చెక్కు తిరిగొచ్చిన సందర్భంలో, ఇంతకుముందు క్రెడిట్ చేసిన మొత్తాన్ని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు యొక్క నోస్ట్రో అకౌంట్‌కి డెబిట్ చేయడం ద్వారా, రిటర్న్ వచ్చిన చెక్కు సొమ్మును పేయీ బ్యాంకు రికవరి చేసుకుంటుంది. తిరిగొచ్చిన చెక్కుపై ఉన్న సొమ్ము వెంటనే (అప్పుడు అమలులో ఉన్న మారకద్రవ్యం రేటు ప్రకారం) ప్రొసీడ్‌లను క్రెడిట్ చేసిన తేదీ నుంచి డిపాజిటర్ నుంచి సొమ్మును రాబట్టిన తేదీ వరకు ఓవర్‌డ్యూ రేటు చొప్పున వడ్డీ మరియు చార్జీలతో పాటు డిపాజిటర్ ఖాతాకు డెబిట్ చేయడానికి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుకు హక్కు కలదు.

విదేశీ కరెన్సీ చెక్కులకు తక్షణం క్రెడిట్

యుఎస్‌డి, జిబిపి, యూరో, సిఎడి మరియు ఎయుడి కరెన్సీలకు యుఎస్‌డి 100 లేదా తత్సమాన విలువ గల విదేశీ కరెన్సీ చెక్కులకు వెంటనే క్రెడిట్ అందించబడుతుంది.

అకౌంట్‌ని సంతృప్తిగా నిర్వహించడం మరియు ఈ కింది అర్హతలను కస్టమర్ నెరవేర్చడానికి లోబడి ఎఫ్‌సిసై చెక్కుకు తక్షణం క్రెడిట్ ఇవ్వబడుతుంది:

- యుఎస్‌డి, జిబిపి,యూరో, సిఎడి మరియు ఎయుడి కరెన్సీలకు చెక్కు విలువ యుఎస్‌డి 100 లేదా తత్సమాన విలువకు (డిపాజిట్ తేదీన) మించకుండా ఉండాలి.
- లబ్ధిదారుని అకౌంట్ కనీసం 12 నెలల పురాతనమైనదై ఉండాలి.
- గత 6 నెలల్లో కస్టమర్ జారీచేసిన అకౌంట్‌లో చెక్కు తిరిగిరావడాలు ఏమీ ఉండకూడదు.
- ప్రొడక్ట్ ఆఫరింగ్ ప్రకారం గత 2 త్రైమాసికాలకు సగటు త్రైమాసిక నిల్వను నిర్వహించాలి.
- ఓవర్‌డ్రాఫ్ట్/రుణ ఖాతాకు తక్షణ క్రెడిట్ సదుపాయం ఇవ్వబడదు.
- ఇంతకుముందు తక్షణం క్రెడిట్ కింద కొనుగోలు చేసిన చెక్కు ఏదీ కలెక్షన్ కోసం అవుట్‌స్టాండింగ్/పెండింగులో ఉండకూడదు లేదా చెల్లించబడకుండా తిరిగిరాకూడదు.
- విదేశీ కరెన్సీ చెక్కుల కలెక్షన్ కోసం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు కరెస్పాండెంట్ బ్యాంకు ఒప్పందం కలిగివున్న దేశంలో లేదా కరెన్సీల్లో చెల్లించబడే చెక్కులకు మాత్రమే ఈ సదుపాయం అందించబడుతుంది.

ఇలాంటి చెక్కులన్నిటికీ ఒక్కో చెక్కుకు రూ. 50/– కస్టమర్‌కి విధించబడుతుంది, మామూలు చార్జీలకు అదనంగా.

తక్షణం క్రెడిట్ ఇవ్వబడిన చోట, చెక్కు తిరిగిరావడం మరియు చెల్లించకుండా తిరిగొచ్చిన చెక్కులపై వడ్డీ విధించుట:

- ఒకవేళ చెక్కు చెల్లించబడకుండా తిరిగొస్తే, చెక్కు విలువ వెంటనే అకౌంట్‌దారుని అకౌంట్‌కి టిటి విక్రయ కార్డు రేటు చొప్పున ఎస్‌బి వడ్డీ రేటు ప్లస్ తక్షణ క్రెడిట్ నుంచి అకౌంట్‌కి డెబిట్ చేయబడిన తేదీ వరకు గల కాలానికి 2%తో పాటు డెబిట్ చేయబడుతుంది.
- విదేశీ కరెన్సీ చెక్కులకు వర్తించే చెక్కు రిటర్న్ చార్జీలు విధించబడతాయి.

5) నష్ట పరిహారం యొక్క విధానం - ఆలస్యంగా వసూళ్ళకు వడ్డీ చెల్లింపు

నష్ట పరిహారం యొక్క విధానం ప్రకారం, జమ చేయబడడంలో పైన చెప్పబడిన కాలపరిమితికిమించి ఆలస్యం అయిన సందర్భంలో, వసూలు చేయవలసిన పత్రం యొక్క మొత్తంపైన కస్టమర్‌కి వడ్డీ చెల్లించబడుతుంది. కస్టమర్లు కావాలని అడిగే పని లేకుండానే వడ్డీ చెల్లించబడుతుంది.

a) ఉరవతలి చెక్కులు వసూళ్ళలో మామూలుగా నిర్ణయించబడిన సమయం యొక్క 7/10/14 రోజులకు మించితే సందర్భానుసారంగా, ఆలస్యమయిన సమయానికి సేవింగ్స్ బ్యాంక్ రేట్.

b) అటువంటి ఆలస్యం 14 రోజులకు మించితే ఆయా సమయానికి టర్మ్‌డిపాజిట్‌కి వర్తించే రేటు చొప్పున వడ్డీ చెల్లించబడుతుంది.

c) ఆసాధారణమైన ఆలస్యం అయిన సందర్భంలో అంటే 90 రోజులకు మించి ఆలస్యమయితే, అనుగుణమైన టర్మ్‌డిపాజిట్‌కి పైన 2% చొప్పున వడ్డీ చెల్లించబడుతుంది.

బ్యాంకుకు బ్రాంచిలు లేని లొకేషన్‌లలో, ఇన్‌స్ట్రుమెంట్ నేరుగా డ్రాయీ బ్యాంకుకు పంపబడుతుంది లేదా కరెస్పాండింగ్ బ్యాంకు ద్వారా కలెక్ట్ చేయబడుతుంది. ప్రొసీడ్‌లను కలెక్టింగ్ బ్యాంకుకు, అంటే హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుకు పంపడంలో డ్రాయీ బ్యాంకు కనుక న్యాయసమ్మతంకాని విధంగా జాప్యంచేస్తే, 14 పని దినాలు దాటిన తరువాత, కస్టమర్‌కి ఏదైనా పరిహారం చెల్లించవలసిన బాధ్యత హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుకు ఉండదు.

డ్రాయీ బ్యాంకులచే జాప్యంచేయబడిన చెక్కుల గురించి కస్టమర్‌లు అడిగినప్పుడు బ్యాంకు పంచుకుంటుంది/తెలియజేస్తుంది.

విదేశీ కరెన్సీ చెక్కుల కలెక్షన్‌లో జాప్యానికి వడ్డీ చెల్లింపు:

విదేశీ కరెన్సీ చెక్కుల కలెక్షన్‌లో జరిగే జాప్యానికి వడ్డీ రూపంలో కస్టమర్‌లకు పరిహారం చెల్లించబడుతుంది, కస్టమర్‌ల నుంచి ఎలాంటి డిమాండు లేకుండా, తెలియజేయబడిన కలెక్షన్ పీరియడ్‌కి ఒక వారానికి మించి జాప్యం జరిగిన సందర్భాల్లో కస్టమర్‌కి ఇలా వడ్డీ చెల్లించబడుతుంది.

చెక్కు నగదుగా మారినప్పుడు కస్టమర్ అకౌంట్‌కి క్రెడిట్ చేసిన వాస్తవ మొత్తంపై ఈ కింది విధంగా వడ్డీ చెల్లించబడుతుంది:

- చెక్కును నగదుగా మార్చడానికి అంగీకరించిన తేదీ నుంచి 30 రోజుల వరకు జాప్యం జరిగిన కాలానికి సేవింగ్స్ బ్యాంకు రేటు.
- ఇలా జాప్యం కనుక 30 రోజులకు మించితే సంబంధిత కాలానికి (90 రోజుల వరకు) టెర్మ్ డిపాజిట్‌కి వర్తించే రేటు ప్రకారం వడ్డీ రేటు చెల్లించబడుతుంది.
- ఒకవేళ అసాధారణమైన జాప్యం కలిగితే, అంటే 90 రోజులకు మించి జాప్యం జరిగితే, కరెస్పాండింగ్ టెర్మ్ డిపాజిట్‌కి మించి 2% రేటు చొప్పున వడ్డీ చెల్లించబడుతుంది.

కొన్ని కరెన్సీల కలెక్షన్‌కి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుకు ఎలాంటి కరెస్పాండెంట్ బ్యాంకు ఏర్పాటు లేదు. ఇలాంటి ఇన్‌స్ట్రుమెంట్లు కలెక్షన్ కోసం డ్రాయీ బ్యాంకుకు నేరుగా ''కలెక్షన్-ప్రాతిపదిక''పై పంపబడతాయి. పైన ఇవ్వబడిన పరిహారం పాలసీ దీన్ని కవర్‌చేయదు, ఎందుకంటే ఇలాంటి చెక్కులు నగదుగా మారేందుకు ఖచ్చితమైన కాల వ్యవధులు లేవు.

6) **ఊరవతలి చెక్కులకు వెంటనే జమ**

బ్యాంక్ యొక్క ప్రస్తుత విధానం ప్రకారం, కస్టమర్ యొక్క నిర్దిష్ట అభ్యర్థనతో లేదా ఐబిఎ మోడల్ చెక్ వసూలు విధానం ప్రకారం, ముందే చేయబడిన ఏర్పాటు ప్రకారం వసూలు చేయబడవలసిన ఊరవతలి పత్రానికి, వెంటనే జమ సమకూర్చబడుతుంది.

బిసిఎస్‌బిఐకి, ఫిబ్రవరి 23, 2007 తేదీ గల తమ ఉత్తరం నం.డి.ఒ. బిసిఎస్‌బిఐ నం. 1585/03.01.001/2006-07 ద్వారా కొన్ని పరిశీలనలు మరియు సలహాలను ఇచ్చింది. దాని ప్రకారం అర్హతగల అన్ని ఎకౌంట్ దారులకు ఒక నిర్దిష్ట మొత్తం వరకు, అటువంటి ఎకౌంట్ల యొక్క సంతృప్తికరమైన నిర్వహణకు లోబడి, వెంటనే జమ సమకూర్చవచ్చునని చెప్పింది

వ్యక్తిగత ఎకౌంట్‌దారులకు రూ. 5000/- వరకు ఊరవతలి చెక్కుల కోసం, ఈ కింద చెప్పబడిన ప్రమాణానికి లోబడి, వెంటనే జమ సమకూర్చబడుతుంది.

a) అర్హతకు ప్రమాణం

1. చెక్కువిలువ రూ. 5000/-కి మించకూడదు.
2. లబ్ధిదారుని యొక్క ఎకౌంట్ కనీసం ఒక సంవత్సరం పాతదై ఉండాలి.
3. గత 6 నెలలలో కస్టమర్ ఎకౌంట్‌లో జారీ చేసిన చెక్కులలో ఏ చెక్కు కూడా తిరిగివచ్చి ఉండకూడదు.
4. ఉత్పత్తి యొక్క ప్రతిపాదన ప్రకారం గత 2 త్రైమాసికాలలో సగటు త్రైమాసిక బ్యాలెన్స్ నిర్వహించబడి ఉండాలి
5. ఓవర్ డ్రాఫ్ట్ / రుణం ఎకౌంట్‌కి, వెంటనే జమ చేయబడే సదుపాయం ఇవ్వబడదు.
6. ఇంతకు ముందు వెంటనే జమ కోసం కొనుగోలు చేయబడిన ఏ చెక్ కూడా వసూలుకు మిగిలి ఉండడంగాని / పెండింగ్‌గా గాని ఉండకూడదు లేదా చెల్లించబడకుండా తిరిగివచ్చి ఉండకూడదు.

b) ఈ సదుపాయం హెచ్‌డిఎఫ్‌సి బ్రాంచ్ స్థానాలపై రాయబడిన చెక్కులకోసం మాత్రమే సమకూర్చబడుతుంది.

మామూలు చెక్ వసూలు ఛార్జీలు వర్తిస్తాయి.

వేంటనే ఇవ్వబడినప్పుడు తిరిగి వచ్చేసిన చెక్కులు మరియు చెల్లించబడకుండా తిరిగి వచ్చేసిన చెక్కులపై వడ్డీ వసూలు :

a) ఒకవేళ చెక్‌గాని చెల్లించబడకుండా తిరికివచ్చేస్తే, ఆ చెక్ యొక్క విలువ, ఎస్‌బి వడ్డీరేటు మరియు ఆసమయానికి అంటే వెంటనే జమచేయబడిన తేదీ నుండి సిఎమ్ఎస్‌చే ఎకౌంట్‌కి ఖర్చురాయబడిన తేదీ వరకు 2%తో సహా, వెంటనే ఎకౌంట్‌కి ఖర్చు రాయబడుతుంది.

b) వెంటనే జమచేయబడిన తేదీనుండి, పత్రం తిరిగివచ్చేసిన తేదీ వరకు, బ్యాంక్ యొక్క నిధులు వెచ్చించబడి ఉంటే తప్ప, కస్టమర్ నుండి వడ్డీ ఏమీ వసూలు చేయబడవు.

c) ఊరవతలి చెక్కులకు వర్తించే చెక్ రిటర్న్ ఛార్జీలు వసూలు చేయబడతాయి.

7. స్థానిక / ఊరవతవి చెక్కుల యొక్క కొనుగోలు

కస్టమర్ యొక్క వ్యక్తిగల అభ్యర్థనతో లేదా ముందేచేసుకోబడిన ఏర్పాటు ప్రకారం, బ్యాంక్ తమ ఏకైక నిర్ణయం ప్రకారం వసూలు కోసం ఇవ్వబడిన స్థానిక/ ఉరవతలి చెక్కుల కొనుగోలు చెయ్యవచ్చు. అలా చెక్కుల కొనుగోలు చేస్తున్నప్పుడు, ఎకౌంట్ యొక్క సంతృప్తికరమైన నిర్వహణ ఒక్కటే కాకుండా చెక్ కర్త యొక్క స్థాయి కూడా, పరిగణించబడే అంశమై ఉంటుంది. చెక్కుల కొనుగోలుపైన అధికారం అప్పగింతమేరకు, అన్ని బ్రాంచీలు అంతరంగిక మార్గదర్శకాలను అనుసరిస్తాయి.

8. రవాణాలో / క్లియరింగ్ ప్రక్రియలో లేదా చెల్లించే బ్యాంక్ యొక్క బ్రాంచ్‌వద్ద కోల్పోబడిన చెక్కులు / పత్రాలు

ఒక చెక్ లేదా ఒక పత్రం వసూలు చేయబడేందుకు స్వీకరించబడి, రవాణాలో లేదా క్లియరింగ్ ప్రక్రియలో లేదా చెల్లించే బ్యాంక్ యొక్క బ్రాంచ్‌వద్ద కోల్పోబడిన సందర్భంలో:

1) కోల్పోబడిన విషయం తెలిసిన వెంటనే, బ్యాంక్ ఆ విషయాన్ని ఎకౌంట్ దారునికి తెలియజేస్తుంది.

2) బ్యాంక్ కస్టమర్‌కి చెక్ కర్తనుండి పత్రం యొక్క నకలును రాబట్టుకునేందుకు, కోల్పోబడిన విషయం మొదలైనవాటి గురించి ధ్రువపత్రం ఇవ్వడం వంటి అన్ని సహాయాలను సమకూరుస్తుంది.

బ్యాంక్, రవాణాలో కోల్పోబడిన పత్రానికి సంబంధించి, కస్టమర్‌కి ఈ కింది పద్ధతిలో నష్టపరిహారాన్ని ఇస్తుంది.

a) వసూలుకు నిర్ణీతమైన కాలపరిమితిని (7/10/14 రోజులు, సందర్భానుసారంగా ఏదయితే అది) మించి, పత్రం కోల్పోబడడం గురించి కస్టమర్‌కి తెలియజేయబడిన సందర్భంలో, వసూలుకు నిర్ణీతమైన కాలపరిమితికి మించిన సమయానికి, పైన వివరించబడిన రేట్లలో వడ్డీ చెల్లించబడుతుంది.

b) అదనంగా, నకలు చెక్కులు / పత్రాన్ని రాబట్టుకునేందుకు, అది వసూలు చేయబడేందుకు ఇంకా కాగల ఆలస్యం కోసం మరో 15 రోజులు సమయానికి, చె క్ ల యొక్క మొత్తంపై సేవింగ్స్ రేటున బ్యాంక్ వడ్డీని చెల్లిస్తుంది.

c) కస్టమర్‌కి వారు /ఆమె నకలు పత్రం జారీకి పీజు వసూలు చేసే బ్యాంక్/ సంస్థ నుండి పత్రాన్ని రాబట్టుకోవలసిన సందర్భంలో, నకలు చెక్/పత్రం పొందేందుకు అయిన సబబైన ఖర్చులు ఏవైనా ఉంటే (రూ. అయిదువందలవరకు), అందుకు రసీదును సమర్పిస్తే కూడా బ్యాంక్ నష్టపరిహారం చెల్లిస్తుంది.

9) పత్రాల యొక్క నిరాకరణ

వసూలు స్వీకరించబడిన చెక్, చెల్లించబడకుండా తిరిగి ఇచ్చివేయబడిన సందర్భంలో, బ్యాంక్ ఆ చెక్ యొక్క విలువనున వెంటనే కస్టమర్ యొక్క ఎకౌంట్‌కి ఖర్చురాస్తుంది. కస్టమర్‌తోగల రకరకాల ఏర్పాట్ల ప్రకారం, బ్యాంక్ యొక్క డబ్బు వెచ్చించబడిన ఆ సమయానికి బ్యాంక్‌వడ్డీ వసూలు చేస్తుంది మరియు లేదా పత్రం ఒక్కింటికి వర్తించే రేటు ప్రకారం కస్టమర్ నుండి రిటర్న్ ఛార్జీలను వసూలు చేస్తుంది.

కస్టమర్‌తో గల ఏర్పాట్లు ప్రకారం బ్యాంక్ తిరిగి వచ్చేసిన చెక్కులను రిటర్న్ మెమోతో మరియు లావాదేవీ స్థాయివివరాల స్టేట్‌మెంట్‌తో బ్యాంక్ ఖర్చుకాయబడిన తేదీ నుండి రెండు పనిరోజులలోగా కస్టమర్ చేతికిస్తుంది లేదా కస్టమర్‌కి పంపిస్తుంది.

10) తప్పనిసరి నిర్బంధం

ఒకవేళ ఏదైనా బ్యాంక్ యొక్క అదుపులోలేని సంఘటనలయిన పొరుగల్లోలం, విధ్వంసక చర్య, లాక్ అవుట్, సమ్మె లేదా ఇతర కార్మిక అశాంతి, ప్రమాదాలు, అగ్నిప్రమాదాలు, సహజవిపత్తులు లేదా ఇతర దైవిక చర్యలు, యుద్ధం, బ్యాంక్ యొక్క సదుపాయాలకు లేదా దాని కరస్పాండెంట్ బ్యాంక్‌ల యొక్క సదుపాయాలకు హాని, మామూలు ఉత్తర ప్రత్యుత్తరాలకు వీలు లేదా అన్ని రకాల రవాణా వ్యవస్థలు లేకపోవడం మొదలైన పరిస్థితులలో వాటికే పరిమితంగాని అనివార్యపరిస్థితులు సేవను అందించే పరిమితుల లోపల, తమ విధులను నిర్వర్తించడాన్ని నిరోధిస్తే, కస్టమర్లకు ఆలస్యమయిన జమలకు నష్టపరిహారం చెల్లించే బాధ్యత బ్యాంక్‌కి ఉండదు.

సర్వీసు చార్జీలు

ఉపయోగించుకున్న సర్వీసులు వేటికైనా బ్యాంకుచే విధించబడే వివిధ రకాల సర్వీసులు మరియు చార్జీలను వివరించే కరపత్రం కొత్తగా తెరిచిన అకౌంట్‌లన్నిటిలోనూ ఉంటుంది. అప్‌డేట్ చేసిన సర్వీసు మరియు ఫీజు కరపత్రం ఏ సమయంలో రిఫరెన్స్ కోసం బ్రాంచిలో కూడా కస్టమర్‌లందరికీ అందుబాటులో ఉంచబడుతుంది. సర్వీసులు మరియు ఫీజులో చోటుచేసుకునే మార్పు ఏదైనా చార్జీని విధించడానికి ఒక నెల ముందుగా కస్టమర్‌లందరికీ తెలియజేయబడుతుంది.

మాసిపోయిన/చిరిగిపోయిన నోట్లు మార్పిడి

మార్పిడి కోసం కస్టమర్‌ల నుంచి/కస్టమర్‌యేతరుల నుంచి మాసిపోయిన/చిరిగిపోయిన నోట్‌లను బ్యాంకు స్వీకరిస్తుంది. ఇలాంటి నోట్‌లను అంగీకరించే ప్రక్రియ ఆర్‌బిఐ నోట్ రీఫండ్ నిబంధనల ప్రకారం నిర్వచించబడింది మరియు దీన్ని పాటించవలసిందిగా కోరుతూ బ్రాంచిలన్నిటికీ పంపిణీచేయడం జరిగింది.

మాసిపోయిన నోట్స్, ముక్కలైన మరియు చిరిగిపోయిన నోట్‌లను మార్పిడి చేసే, వాడుకలో లేని నాణేలతో సహా నాణేలను నోట్‌ల్లోకి లేదా నాణేల్లోకి మార్పిడిచేసే సదుపాయం బ్యాంకు యొక్క బ్రాంచిలన్నీ అందిస్తున్నాయి. మార్పిడి ప్రక్రియ ఆర్‌బిఐ నోట్ రీఫండ్ నిబంధనల ప్రకారం ఉంటుంది.

ఎటిఎం కార్డు/డెబిట్ కార్డు హాట్ లిస్టింగ్

కస్టమర్‌ల నుంచి బ్యాంకు దాని ఫోన్‌బ్యాంకింగ్ చానల్ 24 హవర్స్ ఎ డే ద్వారా మరియు కస్టమర్ వేళల్లో బ్రాంచి చానల్ నుంచి ఎటిఎం కార్డు/డెబిట్ కార్డు హాట్ లిస్టింగ్ సూచనలను బ్యాంకు స్వీకరిస్తుంది. కార్డు జారీచేయబడినప్పుడల్లా కస్టమర్‌లకు ఫోన్‌బ్యాంకింగ్ నంబర్లు అందుబాటులో ఉంచబడతాయి మరియు బ్రాంచిలన్నిటిలోనూ నంబర్లతో కూడిన సవివరమైన కరపత్రం ఉంటుంది.

పెన్షన్ అకౌంట్‌లు

పింఛనుదారులకు కొన్ని ప్రయోజనాలు ఉండే ప్రత్యేక ప్రొడక్ట్‌ని బ్యాంకు అందిస్తోంది. ప్రొడక్ట్ గురించిన వివరాలు బ్రాంచిలన్నిటిలోనూ లభిస్తాయి.

బేసిక్ సేవింగ్స్ బ్యాంకు డిపాజిట్ అకౌంట్

జీరో ఇనిషియల్ పే-ఇన్ మరియు జీరో బ్యాలెన్స్ అకౌంట్ గల బేసిక్ బ్యాంకింగ్ సదుపాయాలన్నిటితో బేసిక్ సేవింగ్స్ బ్యాంకు డిపాజిట్ అకౌంట్‌ని బ్యాంకు అందిస్తోంది. ప్రొడక్ట్ అందించే వాటి గురించిన వివరాలు బ్రాంచిలన్నిటిలోనూ లభిస్తాయి.

విదేశీ మారకద్రవ్య సేవలు

బ్యాంకు దాని యొక్క ఎంపిక చేసిన బ్రాంచిల ద్వారా కస్టమర్‌లందరికీ విస్తృత స్థాయిలో విదేశీ మారకద్రవ్య ప్రొడక్ట్‌లు సర్వీసులు అందిస్తోంది.

విదేశీ మారకద్రవ్య లావాదేవీలన్నీ విదేశీ మారకద్రవ్య నిర్వహణ చట్టం, 1999 (ఫెమా) నియమ నిబంధనలకు లోబడి నిర్వహించబడతాయి.

వివిధ బ్యాంకింగ్ లావాదేవీలకు కాల నిబంధనలు

అన్ని రకాల లావాదేవీలకు లావాదేవీ ప్రాసెసింగ్ కాలం వివరాలు బ్రాంచిలన్నిటిలో లభిస్తాయి.

ఈ కింద ఇవ్వబడిన కాల నిబంధనలు సూచనాత్మకమైనవి మరియు ప్రతి బ్రాంచి/లొకేషన్‌చే నిర్వహించబడే పరిమాణాలు మరియు పీక్/నాన్-పీక్ వ్యవధిపై ఆధారపడి మారుతుంటాయి.

నం.	లావాదేవీ పేరు	తీసుకునే సమయం
1	టెల్లర్ కౌంటర్‌లో నగదు జమ	3 నుంచి 5 నిమిషాలు
2	టెల్లర్ కౌంటరులో నగదు ఉపసంహరణలు	3 నుంచి 5 నిమిషాలు
3	డిమాండ్ డ్రాఫ్ట్‌లు/మాంగర్స్ చెక్కుల జారీ	7 నుంచి 10 నిమిషాలు
4	డిమాండ్ డ్రాఫ్ట్‌లు/మాంగర్స్ చెక్కుల చెల్లింపు	7 నుంచి 10 నిమిషాలు
5	ఫిక్స్‌డ్ డిపాజిట్‌ల రిడంప్షన్	నిమిషాలు
6	కొత్త అకౌంట్‌ని తెరవడానికి	10 నుంచి 15 నిమిషాలు
7	చెక్కుల కలెక్షన్	
A)	లోకల్	సంబంధిత క్లియరింగ్ హౌస్ నిబంధనల ప్రకారం
B)	బ్రాంచి లొకేషన్‌లపై తీసిన అవుట్‌స్టేషన్	ప్రాంతాన్ని బట్టి 7 నుంచి 14 రోజులు
C)	మాకు కరెస్పాండెంట్ బ్యాంక్ తో ఒప్పందం ఉన్న చోట నాన్ బ్రాంచి లొకేషన్‌లపై తీసిన అవుట్‌స్టేషన్	గరిష్ఠంగా 14 పని దినాలు
D)	మాకు కరెస్పాండెంట్ బ్యాంక్ తో ఒప్పందం లేని చోట నాన్ బ్రాంచి లొకేషన్‌లపై తీసిన అవుట్‌స్టేషన్	గరిష్ఠంగా 14 పని దినాలు
E)	విదేశీ	విలువ తేదీ నుంచి 2 నుంచి 16 అంతర్జాతీయ పని దినాలు

*విలువ తేదీ అనేది బ్యాంకు యొక్క నోస్ట్రో అకౌంట్‌లో క్రెడిట్ అయిన తేదీ